రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

వానలు కురవాలి

పోచమ్మతల్లికి మహిళల వేడుకోలు

భక్తి శ్రద్ధలతో బోనాల సమర్పణ

నవాబుపేట జూలై 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని దాతపూర్‌లో గురువారం గ్రామదేవత పోచమ్మతల్లికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బోనాలను ఊరేగించి గ్రామదేవతకు సమర్పించారు. పోతరాజులతో కలిసి మాజీ సర్పంచ్‌లు, యువకులు డప్పుల దరువులకు తగినట్లుగా నృత్యం చేస్తూ అంగరంగా వైభవంగా బోనాలను ఊరేగించారు. బోనమెత్తిన మహిళలను భూమీద కాలు మోపకుండా దారిపోడవునా చీరలు పరిచి పవిత్రంగా బోనాలను ఊరేగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ముఖ్యంగా వానలు లేక పంటలు ఎండుతున్నాయని వానలు కురువాలని గ్రామదేవతను వేడుకున్నారు. అదేవిధంగా ఏ చెడు సోకకుంగా గ్రామాన్ని రక్షించాలని కోరుకున్నారు. ఆ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బల్వంత్‌రెడ్డి, జగన్, మాజీ ఉపసర్పంచ్ బోజిరెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, నారాయణ, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ పట్టణంలో

మేడ్చల్, జూలై 17. ప్రభాత వార్త : మేడ్చల్ పట్టణంలోని నల్ల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రతేక్య పూజలు జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు నర్సింగ్ రావు, వెంకటేష్, దర్శన్, బాల మల్లేష్‌లు ఎంపీకి స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మిగతా 2లో

అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంపీ ఈటల

ఉత్తమ సేవలకు పురస్కారాలు

షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై17 : షాద్‌నగర్ డివిజన్‌లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి విధులలో రెగ్యులర్‌గా పనిచేస్తూ వారికి కేటాయించిన టార్గెట్‌ను సాధించి, బాగా పనిచేసిన వారికి ఉత్తమ అవార్డులు అంద జేశారు. రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.వెంక టేశ్వరరావు ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలలో షాద్‌నగర్ డివిజన్‌లో ఉత్తమ అవార్డులు అందుకున్న వైద్యా ధికారి డాక్టర్ నిఖిత, కేశంపేట పీహెచ్‌సీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేష్, పీహెచ్‌సీ కొత్తూరు, బెస్ట్ హెల్త్ ఎడ్యుకేటర్‌గా జె.శ్రీనివాసులు షాద్‌నగర్ డివిజన్, ఉత్తమ పీహెచ్‌సీ లుధియా కొందుర్గు, ఉత్తమ సూపర్‌వైజర్‌గా చంద్రకళ చించోడ్ పీహెచ్‌సీ, మిగతా 2లో



ప్రపంచ జనాబా దినోత్సవ అవార్డు అందుకుంటున్న విజయలక్ష్మి

ఖరీఫ్‌పై... కర్షకుల మోఘాలు



మెదక్‌పల్లిలో ఎండుతున్న మొక్కజొన్న పైరు

వర్షాలు లేక ఎండిపోతున్న పంట మొక్కలు..

చెరువులు, బావులు, కుంటలలో కానరాని నీళ్లు..

పంట కాపాడకోవటానికి భగీరథ ప్రయత్నాలు

తుంపర సేద్యం పరికరాలే దిక్కు

లక్షల పెట్టుబడి వృధా అవుతోందని అన్నదాతల ఆవేదన

దుద్యాల్/కొండపల్లి జూలై 17, ప్రభాతవార్త : గత 20 రోజుల నుండి వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు తీరని నష్టం ఏర్పడిందని, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృగశిర కార్తెలో కాస్తో, కూస్తో కురిసిన వర్షానికి రైతులు పెసర, బెబ్బెర, కంది వంటి ఆరుతడి పంటలు వేసుకున్నారు. ఆ తర్వాత ముఖం చాటేసిన వర్షాలు ఆరుద్ర కార్తెలో అక్కడక్కడ కొద్దిపాటిగా కురవడంతో పంట మొక్కలు జీవం పోసుకున్నాయి. జులై 6 నుండి ప్రారంభమైన పునర్వసు (పెద్ద పుష్యల) కార్తెలో వర్షం చి నుకు కూడా పడలేదు. పంటలన్నీ వాడిపోయి నేల చూపు చూస్తున్నాయి. రైతులు ఆందోళన చెందుతు ఆకాశం వైపు చూస్తున్నారు. అక్కడక్కడ బోరు బావుల కింద పంటలు వేసిన రైతులు కొద్దిపాటి నీటి సౌకర్యంతో తుంపర సేద్యం ద్వారా పంటలకు నీటిని అందిస్తున్నారు. సుమారు గత నాలుగు వారాల నుండి వర్షాలు పడకపోవడంతో పంటల ం రక్షించుకోవడం కోసం రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. జులై 20 నుండి పుష్యమి (పెద్దపుష్యల) కార్తె రాబోతుంది. నేటికీ వర్షాల జాడలేదు. పుష్యమికార్తెలో వర్షాలు పడరాదని పడితే వేరు వ్యవస్థ పెరిగి పంటలు బాగా పండవని రైతుల నమ్మకం. మండలంలో ఎక్కువగా వరి సాగు అవుతుండడంతో వర్షాలు లేక వరి పండించే రైతులు వె నుకడుగు వేస్తున్నారు. ప్రతిరోజు వ్యవసాయ బావుల వద్ద ఆరుతడి పంటలైన కంది, పెసర, బెబ్బేరా వంటి పంటల ం రక్షించుకోవడం కోసం రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తూనే వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడైనా వర్షాలు కురిస్తే వ్యవసాయ ప నులు సాఫీగా సాగుతాయని గంపెడాశతో రైతులు ఎదురుచూస్తున్నారు.

తుంపర సేద్యం పరికరాలతో పంటకు నీటిని అందిస్తున్న దృశ్యం

లక్షల పెట్టుబడి వృధా

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రైతులు మిగతా 2లో

వర్షం కోసం బొడ్రాయికి పూజలు

తలకొండపల్లి జూలై 17 ప్రభాతవార్త: తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో గురువారం నాడు వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ గ్రామంలోని బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ కలిసి గ్రామంలోని బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుణ దేవుడు కరుణించకపోవడంతో తమ రైతులు వేసుకున్న పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని మిగతా 2లో

మహిళా సంఘాల సభ్యులకు చెక్కును అందజేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వడ్డీ లేకుండా రూ. 20 వేల కోట్లు

మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నాం

ఆర్థిక స్వావలంబన కల్పనే ప్రభుత్వ ధ్యేయం

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, జులై 17, ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో రాణించి, ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైన రూ.9.12 కోట్లు వడ్డీ మాఫీ రుణాల మొత్తాన్ని స్పీకర్ అందజేశారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీల ం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ం కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాల ం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొ నుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాల ం ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాల ం కూడా అమలు చేస్తున్నామన్నారు. కోటీ మంది మహిళల ం కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహిళా సంఘాలకు అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రకాలైన వ్యాపారాలు చేసేందుకు ధైర్యంగా ముందుకు రావాలని ఆయన తెలిపారు.

మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి చెందిన రెండు వేల 987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల మిత్తీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, హెల్ప్ డైరెక్టర్ జాన్సన్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీవో సభ్యులు జాఫర్, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జానకి తదితరులు పాల్గొన్నారు.

వాట్ ఈజ్ దిస్..?

కుళ్లిన కూరగాయలతో వండుతారా

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై సబ్ కలెక్టర్ సీరియస్

బొంరాస్‌పేట్, జులై 17, ప్రభాతవార్త: కుళ్లిన కూరగాయలతో వంటలు వండి విద్యార్థులకు వడ్డిస్తారా వాట్ ఈజ్ దిస్..అంటూ వార్డెన్ పై సబ్ కలెక్టర్ సీరియస్ అయ్యారు. గురువారం బొట్లోవోని తండా గ్రామ పంచాయతీ లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆఖస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు ను ఆయన పరిశీలించారు.నేరుగా కిచెన్ షెడ్ కు వెళ్లి అక్కడ ఉన్న కుళ్లిన కూరగాయల ం చూసి వార్డెన్ విక్రమ్‌సింగ్ పై సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బ తినేలా కుళ్లిన కూరగాయలతో వంటలు చేస్తారా పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మె నూ ప్రకారం పాఠశాలలో అన్ని అమలు చేస్తున్నారా...ఏవైనా ఇబ్బందులున్నాయా అని నేరుగా ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల తహశీల్దార్ పద్మావతి ఉన్నారు.

మధ్యాహ్నం భోజన తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

వండిన అన్నాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

రెవెన్యూ కార్యాలయంలోనూ తనిఖీ

సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గురువారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆఖస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానంగా రెవె న్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల ం స్వయంగా పరిశీలించి వివరాల ం మండల తహశీల్దార్ పద్మావతిని అడిగి ఆయన తెలుసుకున్నారు. మండల పరిధిలో 17 రెవె న్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవి న్యూ సదస్సులో 425 దరఖాస్తులు రైతుల నుండి అందగా అందులో ప్రభుత్వ మరియు కోర్టు వివాదాలకు సంబంధించి 349 దరఖాస్తులుండగా తాత్కాలికంగా వాటిని పక్కన పెట్టినట్టు తహశీల్దార సబ్ కలెక్టర్ కు తెలియ జేశారు. ఎలాంటి భూ వివాదాలు లేని పట్టా భూములకు సంబంధించి 76 దరఖాస్తులు మిగతా 2లో

చెత్త ఎత్తరు.. వీధి లైట్లు వెలగవు

బూచన్‌పల్లి పంచాయతీ తీరుపై యువకుల ఆగ్రహం

మర్పల్లి జులై 17 ప్రభాతవార్త : మర్పల్లి మండలంలోని బూచన్‌పల్లి గ్రామంలో గత రెండు నెలల నుండి పారిశుధ్యం అస్త వ్యస్తంగా మారిందని, వీధిలైట్లు వెలగవు. చెత్త ట్రాక్టర్ రాదు గ్రామం స్పేషల్ ఆఫీసర్ల కాలంలో అస్తవ్యస్తంగా మారిందనీ గ్రామయువకులు కొందరు యువకులు ధర్నాకు దిగారు. మర్పల్లి మండల బిఆర్‌యస్ యూత్ అధ్యక్షుడు బి.మధూకర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలోని కొందరు యువకులు ధర్నాకు దిగి గత రెండు మూడు నెలల నుండి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగానే మారిందనీ, అటు స్పేషల్ ఆఫీసర్లు, పట్టించుకోక, ఇటు గ్రామ కార్యదర్శికి ఎన్ని సార్లు విన్న వించిన పట్టించుకోవడం లేదని ఆ యువకులు విమర్శించారు. వీధి లైట్లు, వెలగవని, గ్రామంలోకి చెత్త గ్రాక్టర్ రాక చెత్త ఎక్కడి క్కడేకుప్పలుగా పేరుకు పోయిందని వారు పేర్కొన్నారు. వెంటనే పారిశుధ్యం పనులు బాగు చేసి, వీధిలైట్లు వెలిగేలా చూడాలని, లేనిపక్షంలో మండల స్థాయి ఎదుట ధర్నా చేపడుతామనీ వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో, మధూకర్, గ్రామకమిటి బిఆర్‌యస్ అధ్యక్షుడుయాదగిరి, మల్లేశ్,ఖలీల్, శివరాజెందర్‌రెడ్డి, రమేశ్, అనీల్, లక్ష్మన్, చిన్నా, రవిచహోహన్, బక్కన్న, నర్సిం ములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

వంతెన నిర్మించి అప్రోచ్ రోడ్డు వదిలేశారు

నిరుపయోగంగా మారిన దోర్నాల బ్రిడ్జి

రూ.2.60 కోట్లు ఖర్చు చేసిన ఉపయోగం సున్న

పనులు పూరిన చేస్తే 40 ఊళ్లకు ప్రయోజనం

ధారూరు, జులై 117, ప్రభాతవార్త : అదో చిన్న వంతెన. ఇంకా నిర్మాణ దశలో కొట్టు మిట్టాడుతోంది. ఎనిమిదేళ్లుగా దానికి పట్టిన గ్రహణం వీడటం లేదు. ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయకుండా వదిలేశారు. రాజకీయుల మధ్య ఆధిపత్య పోరు. ఫలితంగా పరిసర ప్రాంతాల ప్రజలు నలిగిపోతున్నారు. ఎట్టకేలకు ఇటీవల వంతెన పూర్తి చేశారు. అప్రోచ్ రోడ్డును మాత్రం వదిలేశారు. దానివల్ల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు కావడం లేదు. ప్రతియేటా వానాకాలంలో ప్రయాణికులు తంటాలు పడుతూనే ఉన్నారు. పలుమార్లు ధర్నాలు చేసి అలసిపోయారు. విసిగెత్తి వేసారిన జనం ఇప్పుడా బ్రిడ్జీని అడగడమే మానేశారు. సుమారు 40 గ్రామాలకు అనుసంధానంగా చేస్తే ధారూరు మండలం దోర్నాల బ్రిడ్జీపై ప్రత్యేక కథనం.

రైల్వేస్టేషన్ ధారూరు నుంచి దోర్నాల మీదుగా నాగారం, తాండూరు ప్రాంతాల వైపు వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారి ఉంది. ఈ రహదారిన ప్రవహించే కాగ్నా నదిపై గతంలో లోలెవల్ కాజ్‌వే నిర్మించారు. 2016లో కురిసిన భారీ వర్షాలకు కాజ్‌వే కొట్టుకుపోయింది. ఫలితంగా ధారూరు, దోర్నాల తండా, దోర్నాల, రాస్నం, పగిడియాల్, నాగారం, కుమ్మరిపల్లి, మైలారం, గురుదోట్ల, అంపల్లి, మదన్‌పల్లి, మోమిన్‌కలాన్, అంతారం, పగిడ్యాల, బాగాయిపల్లి, సంగాయిపల్లి, గంగాసాగర్, ముద్దాయిపేట, అచ్యుతాపురం, నాగసమందర్, బాణాపూర్, నేర్నపల్లి, బొంరాస్‌పేట, తాండూరు ప్రాంతాలకు రవాణా స్తంభించింది. 2017లో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆరంభం నుంచీ పనులు ముందుకు సాగడం లేదు. అప్పట్లో వాగు దాటుతూ పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.

వంతెన పనులకు రూ.4.70 కోట్లు నిధులు మంజూరు చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు నెలలు పట్టాయి. ఎట్టకేలకు పనులు దక్కించుకున్న గుత్తేదారు మధ్యలోనే వదిలేశారు. ఆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమంటూ మరో గుత్తేదారుకు ప ంలు అప్పగించారు. సదరు నిర్మాణ సంస్థ కూడా పిల్లర్లకే పరిమితం చేసి చేతులెత్తేసింది. ప్రజల ంచి ఒత్తిడి రావడంతో ముచ్చటగా మూడో గుత్తేదారుకు అప్పగించారు. అయితే, అప్పట్లో మంజూరు చేసిన నిధులతో వంతెన పూర్తి చేయడం కష్టమని తేల్చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త అంచనాల రూపొందించింది. అదనంగా రూ.2.60 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఎట్టకేలకూ పడిలేస్తూ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేశారు. కానీ ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయలేదు. దానివల్ల వంతెనపై నుంచి వెళ్లేందుకు అనుకూలంగా లేదు. తాత్కాలికంగా వేసిన రోడ్డుపై నుంచే వాహనాలు నడుస్తున్నాయి. ప్రతియేటా వర్షాకాలంలో రాకపోకలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. కనీసం ఇప్పుడైనా పూర్తయితే బ్రిడ్జీ ఉపయోగంలోకి వస్తుంది. అధికారులు, ప్రజా ప్రతినిధుల పనితీరుపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రత్యేక విశేషమేమిటంటే.. బ్రిడ్జీకి శంకుస్థాపన చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు ముగ్గురు ఎమ్మెల్యేలు మారిపోయారు. వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు హయాంలో శంకుస్థాపన వేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ హయాంలో కొంత వరకు పనులు ముందుకు సాగాయి. ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నిధులు మంజూరు చేయించారు. వంతెన ఎప్పుడు ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్న వంతెన

మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, కలెక్టర్ మనుచౌదరి తదితరులు

వ్యాపారాల్లోనూ రాణించాలి

మహిళా సంఘాలకు చీఫ్ విప్, మహేందర్‌రెడ్డి పిలుపు

శామీర్‌పేట, జూలై 17, ప్రభాతవార్త : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి సూచించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా శుభం పంక్షణ్‌హాల్‌లో సెర్ప్, మెప్మాల ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులతో నిర్వహించిన మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, అదే విధంగా మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ ఎంపి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు. మిగతా 2లో

ఖరీఫ్‌పై కరువు మేఘాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో ఉత్సాహంగా వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి తమకున్న పొలాలను చదును చేసి పంటలు వేశారు. తుదకు వర్షాలు రాక వేసిన పంటలు ఎండిపోతుండడంతో వాన రాక కోసం రైతన్నలు ఎదురుచూపులు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షాలం ప్రారంభంలోనే రైతులు దుక్కులు చదును చేసి మొక్కజొన్న, పత్తి, కంది, జొన్న పంటలను వేసుకున్నారు. వర్షాలాం జూన్ మాసం ఆరంభంలో ఎంతో ఉత్సాహంగా ఉన్న రైతులు ప్రస్తుతం పంటలు ఎండిపోతుండడంతో ఎంతో ఆవేదనకు గురవుతున్నారు. మండలంలో సుమారుగా మొక్కజొన్న వేలాది ఎకరాలు, పత్తి 2700 ఎకరాలు, జొన్న 225 ఎకరాలు, కంది 85 ఎకరాలు, వరి ఒక వెయ్యి ఎకరాల్లో సాగు చేసినట్లు మండల అధికారులు తెలిపారు. రైతులు వేసుకున్న మొక్కజొన్న పంటలు ఇప్పటికే 60 శాతం మేర ఎండిపోయే పరిస్థితి నెలకొంది. మండలంలోని చుక్కాపూర్, మెదక్ పల్లి ,రాంపూర్, జంగారెడ్డిపల్లి, ఖానాపూర్, వెంకటరావుపేట్, గట్టుప్పలపల్లి, గౌరుపల్లి, బాల్నపల్లి తండాలలో రైతులు వేసుకున్న మొక్కజొన్న పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. లక్షల రూపాయలు పెట్టుబడి ఖర్చుగా చేసి వ్యవసాయం చేస్తున్నప్పటికీ వర్షాలాం తుదకు వరుణదేవుడు కరుణించక పోవడంతో రైతన్నల పాలిట పెట్టుబడి శాపంగా మారి ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి. గత నెల క్రితం జూన్ మాసంలో సాధారణము కంటే 15/ శాతం తక్కువగా కురిసిన వర్షం ప్రస్తుత జూలై మాసంలో సాధారణం కంటే 20 నుంచి 30 వర్షం సాధారణం కంటే మరీ కంటే తక్కువగా కురిసినట్లు అధికారుల లెక్కలు తెలుపుతున్నాయి. గత సంవత్సరం కురిసిన వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం రైతులు తమ కులాలను అధికంగా సాగు చేసి పంటలు వేసుకున్నారు. అయినా వారి ఆశలు గండి కొట్టే విధంగా వర్షం రాకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నట్లు ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. రెండు మూడు రోజుల్లో వర్షాలు కురువనిచో తాము వేసుకున్న పంటలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమపై దృష్టి పెట్టి ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల రైతులు కోరుచున్నారు.

వానలు కురవాలి

(మొదటి పేజీ తరువాయి)

మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దాస్, తవంశీ విజయ్, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, సర్వేశ్వర రెడ్డి, మహేష్, వంశీ రెడ్డి, పురుషోత్తం, మల్లికార్జున్, పురుషోత్తం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై17 : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో భగత్‌సింగ్ కాలనీలో ఉన్న కట్టమైసమ్మ ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతల సహాయంతో నిర్మించిన అన్నదాన సత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాన సత్రాన్ని నిర్మించేందుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, పిల్లలు ఆటాపాటలతో పోతురాజుల విన్యాసాలతో బోనాల పండగ నిర్వహించడం సంతోషంగా ఉందని, అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నడికూడ యాదగిరి యాదవ్, జంగరాజు, రోమియో రమేష్, సురేష్, శ్రీశైలం గౌడ్, సిద్దోటం భీమయ్య, తులసీరాం నాయక్, నరసింహులు యాదవ్, మహమ్మద్ అలీ, నరేష్, తుపాకుల శేఖర్, అందె మోహన్, ముబారక్ అలీ ఖాన్, శ్రీనివాస్, శ్రీనివాస్, కమ్మరి బాలరాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో దేవుడు కనికరించి వర్షం కురిపించాలని లేనిచో ప్రజలందరూ ఎన్నో ఇబ్బందులకు గురవుతారని, రైతులు తమ పంటలను పూర్తిగా ఎండిపోవడంతో దిక్కుతోచని స్థితిలో అధిక వడ్డీలకు పెట్టుబడులు తెచ్చి ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉన్నందున ప్రజలందరికీ మేలు చేకూర్చే విధంగా వర్షం రావాలని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య, శరత్ చంద్ర మహేష్ అశోక్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఫార్మసిస్టుగా రాజశేఖర్ నందిగామ పీహెచ్‌సీ, ఉత్తమ స్టాఫ్ నర్సుగా సునీత బూర్గుల పీహెచ్‌సీ, ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా వెంకట మున్సి పీహెచ్‌సీ బూర్గుల, ఉత్తమ ఏఎన్‌ఎం స్వప్న పిపి.యూనిట్ షాద్‌నగర్, ఉత్తమ ఆశ రాధిక నందిగామ పీహెచ్‌సీ అవార్డులు అందుకున్నారు.

వాటీజ్ దిస్..?

(మొదటి పేజీ తరువాయి)

రెవె న్యూ సదస్సులో రాగా ఇప్పటి వరకు 35 దర ఖాస్తుల ు పరిష్కరించినట్టు తహశీల్దార్ సబ్ కలెక్టర్ కు వివరించారు. మిగిలిన దరఖాస్తుల ు సైతం పూర్తి విచారణ చేసి పరిష్కరించి తుది నివేదిక ు తనకు అందజేయాలని మండల తహశీల్దార్‌ను ఆయన ఆదేశించారు.

వ్యాపారాల్లోనూ రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)

దీనిలో బ్యాంక్ లింకేజీ కింద 619స్వయం సహాయక సంఘాలకు రూ.38కోట్ల 86లక్షల రూపాయలు 5మండలాలకు చెందిన 3,698మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ రాయితీ కింద కోటి 79లక్షలు, 5మంది మహిళలకు లోన్ బీమా కింద 3లక్షల 19వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, కలెక్టర్ మనుచౌదరి పలువురితో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్‌విప్,ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించటంతో పాటు మహిళా సంఘాలకు బస్సులు ఇచ్చి కిరాయికి ఇచ్చే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించటం జరిగిందన్నారు. జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు నడిపించే బాధ్యతను అప్పగించినట్లు వివరించారు. మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు రుణాలు అందించి ఆర్థికంగ ఎదుగుదలకు ప్రోత్సహిస్తుం దన్నారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్ముకోవటానికి ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందని, వచ్చే లాభాలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర హజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఇంచార్జి డిఆర్‌డిఓ కాంతమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అజయ్‌లక్ష్మి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ మమతబాయి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యంలో సంచలనం గుడిపాటి వెంకట చలం

చిక్కడపల్లి, జూలై 17 ప్రభాతవార్త: సంప్రదాయం నేపథ్యం గా తెలుగు సాహిత్యం విస్తరిస్తున్న తరుణం లో ఆచారాలు అప్పటి వరకూ స్త్రీ లపై వున్న ఆంక్షల ను ధిక్కరిస్తూ సంచలనం సృష్టించిన వారు గుడిపాటి వెంకట చలం అని సాహితీ కిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు అన్నారు. గురువారం ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా విఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన సుప్రసిద్ధ తెలుగు రచయిత, గుడిపాటి వెంకటాచలం యాదిలో కార్యక్రమంలో గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో జరిగింది. ప్రధాన వక్త గా పాల్గొన్న పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ ఇరవైవ దశాబ్దం లో స్త్రీ హక్కులు స్వేచ్ఛ అంశాలుగా రచనలు చేసిన వారు చలం అని చెప్పారు. చలం రచనలు చాలా వరకు స్త్రీల జీవితాలను ఇతివృత్తంగా చేసుకుని ఉంటాయని, ముఖ్యంగా సమాజంలో వారికి ఎదురయ్యే శారీరక, మానసిక హింసలు, వాటిని వారు ఎదుర్కొనే విధానాలుంటాయని,

ప్రసంగిస్తున్న సాహితీ కిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు

మొత్తంగా ఆయన రచనలలో ఇతివృత్తమూ, తాత్వికతా, రచనాశైలీ ఆయనకు ఆధునిక తెలుగు రచనా రంగంలో అనన్యమైన స్థానాన్ని సంపాదించిపెట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకట్ రెడ్డి, ప్రముఖ సంఘసేవకులు పీఎస్ ఆర్ మూర్తి, సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు దేవసేన, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పేరిట రాష్ట్రంలో కల్లును నిషేదించే కుట్ర : అమరవేణి నర్సాగౌడ్

హైదరాబాద్,జూలై 17,ప్రభాతవార్త: కల్తీకల్లుపేరిట రాష్ట్రంల కల్లును నిషేదించే కుట్ర జరుగుతుందని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ ఆరోపించారు. ఈమేరకు గురువారం హైదరాబాద్ లోని మోకుదెబ్బ రాష్ట్ర కార్యాలయంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ అధ్యతన జరిగింది.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి తిజు బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్ట్ న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింహులు గౌడ్‌లు ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కల్తీ కల్లు తాగి మరణించిన నిరుపేద ప్రజలకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తున్నాం ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం అన్నారు. ఈ సంఘటనకు భాద్యులు ఐన వారిపైన కఠిన చర్యలు తీసుకోని మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అయితే ఎక్కడో ఒక్క

సమావేశంలో మాట్లాడుతున్న నర్సాగౌడ్, సిద్ధిరాములుగౌడ్, కిరణ్ గౌడ్ తదితరులు

దగ్గర జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా కల్లు దుకాణాలపై కల్తీ పేరిట దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతూ గీత కార్మికులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు లిక్కర్ లాబీలో పడి కల్తీ పేరిట కల్లును నిషేదించి గౌడ కులస్తులను రాజకీయంగా అణిచివేయాలంటే ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని చూస్తున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగొని రవీందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రాజేందర్ గౌడ్ లతో పాటు తెలంగాణ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

చిక్కడపల్లి, జూలై 17 ప్రభాతవార్త: ద్విచక్రవాహనాలను దొంగిలిస్తూ పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఓ వ్యక్తిని చిక్కడపల్లి పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కర్నూలు నగరానికి చెందిన కుడుముల మధుసూదన్‌రెడ్డి (44) ప్రస్తుతం కడప జిల్లా యర్రగుంట్ల గ్రామంలో నివవాసమంటున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బును సంపాదించాలనే ఆశతో హైదరాబాద్ నగరానికి చేరుకుని దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఇప్పటి వరకు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో పల్సర్ ద్విచక్రవాహనం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుచానూర్, ఈస్ట్ తిరుపతి పోలీసుస్టేషన్ పరిధిలో రెండు ద్విచక్రవాహనాలు, దోమలగూడ పోలీసుస్టేషన్ పరిధిలో మరో వాహనాన్ని దొంగిలించాడు. ఇదే సమయంలో ధాన్యాసి రాంబాబు అనే వ్యక్తి ఈ నెల 10వ తేదీన జవహర్‌నగర్ ఎస్సార్టీ ప్రాంతంలో నివాసముంటున్న తన చెల్లెలు నివాసానికి తన ద్విచక్రవాహనంపై వెళ్లాడు. ఇంటి ముందు పార్కు చేసిన అనంతరం తిరిగి వచ్చిచూసేసరికి కనిపించలేదు.

ద్విచక్రవాహనాల దొంగను అరెస్టు చేసిన పోలీసులు

దొంగతనానికి గురైన వాహనం కోసం గాలించినా కూడా ఫలితం లేకపోవడంతో చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. డిఐ శంకర్, ఎస్ఐ ఎల్.మౌనిక నేతృత్వంలో బృందాన్ని ఏర్పాటు చేసిన పోలీసులు 30 సీసీ కెమెరాలు, అనుమానిత వ్యకక్తులను, ఇతర మార్గాల ద్వారా విచారణ జరిపించారు. ఫలితంగా మధుసూదన్‌రెడ్డి అనే వ్యక్తి దొంగతనాలకు పాల్పడుతున్న గుర్తించి, అరెస్టు చేసి అతడి వద్ద నుంచి నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్, డిఐ ఎం.శంకర్ పర్యవేక్షణలో, ఎస్ఐ ఎల్.మౌనిక కేసును నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించారు.

ఎటిఎం చోరీ దొంగలముఠా అరెస్ట్

రూ 17లక్షల నగదు, 4 ద్విచక్రవాహనాలు, గ్యాస్ కటింగ్ మిషన్ల స్వాధీనం

కుత్బుల్లాపూర్, జూలై 17 ప్రభాతవార్త

ఒకవైపు పోలీసుల కార్డన్‌సర్చ్ జరుతున్న ప్రాంతానికి కూతవేటు దూరంలో గల ఎటిఎంలో గ్యాస్‌కట్టర్ ద్వారా చోరీకి పాల్పడి సవాల్ విసిరిన ముగ్గురు అంతరాష్ట్ర దొంగల ముఠాను జీడిమెట్ల పోలీసులు ఛేదించారు. హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని పలు నేరాలలో పాల్గొని అక్కడినుండి శిక్ష తప్పించుకునేందుకు జైలులోనే పథకాలను రూపొందించి ఎటిఎంల దొంగతనాలకు శ్రీకారం చుట్టిన అంతరాష్ట్ర దొంగలముఠాను ఎట్టకేలకు పట్టుకుని చోరీచేసిన రు.లు. 34లక్షల 71వేల నగదుకు గాను 17లక్షల నగదును వారినుండి స్వాదీనం చేసుకుని వారిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్, ఎసిపి నరేశ్‌రెడ్డి, సర్కిల్‌ఇన్‌స్పెక్టర్లు ఎస్.కనకయ్య, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్‌లు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల9వ తేదీరాత్రి గాజులరామారం మార్కండేయనగర్‌లో గల ఒకే సెంటర్‌లోని ఎటిఎం సెంటర్లలో ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. హర్యాన, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ముఠా ఈ నేరాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యాసిన్ హుసేన్, ఎం.డి. ఆబేద్, అమీద్ అన్సారీలు పరిచయమయ్యారు. యాసిన్‌హుసేన్ స్థానికంగా ఒక ఫోక్సో కేసులో నిందితుడిగా శిక్షపడి అక్కడినుండి తప్పించుకునేయత్నంలో జైలులో ఎం.డి. ఆబేద్, అమీద్ అన్సారీలతో పరిచయంఏర్పడి హైదరాబాద్ నగరానికి వచ్చి బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లోని బాయ్స్ హాస్టల్‌లో దిగారు. స్థానికంగా గ్యాస్ సిలిండర్, కట్టర్ మిషన్‌ను కొనుగోలుచేసి ఎటిఎంలపై గురిపెట్టారు. ఎటిఎం కేంద్రాలలో ఏవైర్లను, ఏప్రాంతంలో కత్తిరిస్తే సైరన్ మోగదనే విషయంపై వీరు ముందే అవగాహణ కల్పించుకుని ఖచ్చితంగా ఆదేప్రాంతంలోని వైర్లను కట్‌చేసి హెచ్‌డిఎఫ్‌సి ఎటిఎం క్యాష్‌బాక్సులో గల రు.లు. 34 లక్షల70వేల నగదులో హర్యానకు తరలివెళ్లారు. అప్పటి నుండి నేరస్థులకోసం గాలిస్తున్న బాలానగర్ డివిజనల్ పరిధిలోని పోలీసులు ఏడు బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాలలోని మొత్తం సిసి పుటేజీల తనిఖీచేసి దొంగలు హర్యాన, మధ్యప్రదేశ్‌లకు వెళ్లిపోయినట్లు గుర్తించారు. నిందితులు గతంలో 30కి పైగా ఎటిఎం చోరీలు, ఇంళ్లతాళాలను పగలగొట్టి చోరీచేసే విషయాలో కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా నియమించబడ్డ ఏడు పోలీసు బృందాలు ఎట్టకేలకు చోరీలకు పాల్పడిన ముగ్గురుని అదుపులోకి తీసుకుని వీరివద్ద మిగిలిన రు.లు. 17లక్షల రూపాయలను స్వాదీనం చేసుకోవడంతో పాటు చిన్న గ్యాస్ సిలింగర్, గ్యాస్ కటింగ్ మిషన్, నాలుగు దిచక్ర వాహనాలను స్వాదీనం చేసుకుని వీరిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈమేరకు ప్రత్యేక ప్రతిభ, శ్రద్ధ కనబర్చిన పోలీసు అధికారులకు బాలానగర్ డివిజన్ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో క్రైమ్ డిసిపి ముత్యం రెడ్డి, సిసిఎస్ అడిసనల్ డిసిపి పి.సత్యనారాయణ, బాలానగర్ అడిషనల్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సత్యనారాయణ, ఎసిపి పి.నరేశ్‌రెడ్డి, క్రైమ్ ఎసిపి వై.నాగేశ్వర్‌రావు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాల్‌నాయుడు, ఎం.పవన్, బాలానగర్ డిఐ నాగిరెడ్డిలు పాల్గొన్నారు.

ఎటిఎం చోరీ వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తదితరులు

గంధంగూడలో ఎస్‌టిపి ప్లాంట్లు పెట్టవద్దని వినతి

నార్సింగి, జూలై 17 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడలో ఎస్‌టిపి ప్లాంటును పెట్టవద్దని కోరుతూ గురువారం కాంగ్రెస్ నాయకులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండ్లగూడ కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, మాజీ కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ విఘ్నేశ్వర కాలనీ, బృందావన్‌కాలనీ, కేకే-2, దత్తాత్రేయ కాలనీల మధ్యన జల మండలి అధికారులు ఎస్‌టిపిని పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించడంను వెంటనే విరమించుకోవాలన్నారు. వందలాది మంది ప్రజలు ఉంటున్న ఈ ప్రాంతంలో ఎస్‌టిపి ప్లాంటును ఏర్పాటు చేస్తే వాతావరణ కాలుష్యం, శబ్దకాలుష్యం ఏర్పడుతుందని, స్థానిక ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతారన్నారు. ప్రజలు లేని ప్రాంతాలలో ఈ ఎస్‌టిపిలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరామని తెలిపారు. వినతిపత్రం చదివిన తరువాత రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా నావంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే స్పందన పట్ల కాలనీల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, నాయకులు హరీష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

గంధంగూడలో ఎస్‌టిపి ప్లాంటును ఏర్పాటు చేయవద్దని కోరుతూ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం

20న బోనాలు, 21న రంగం

వివరాలు వెల్లడించిన ఆలయ వ్యవస్థాపక కమిటీ చైర్మన్ గౌతంకుమార్ పటేల్

ముషీరాబాద్, జూలై 17, ప్రభాతవార్త: నగరంలో ప్రసిద్ధి గాంచిన లోయర్‌ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవాలయ వ్యవస్థాపక కమిటీ చైర్మన్ గౌతంకుమార్ పటేల్ తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఆలయ ఈవో సాంబశివరావు, ప్రధాన అర్చకులు సాత్విక్‌శర్మలతో కలసి బోనాలకు సంబంధించిన బ్రోచర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలను వివరించారు. 20వ తేదీ బోనాల సందర్భంగా ఉదయం 3.30 నిమిషాలకు పంచామృతాభిషేకం, ప్రత్యేక సుగంధ పూరిత పుష్పాలంకరణ, బాలభోగం అనంతరం, అమ్మవారి నిత్య దర్శనం ఉంటుందని అన్నారు. మధ్యాహ్నం నిషాపూజ, బలిహరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం రంగం సందర్భంగా తెల్లవారుఝామున పంచామృత అభిషేకంతో పాటు రక్తాక్షి అలంకరణ, అనంతరం బాలభోగం, అమ్మవారి దర్శనం ఉంటాయని అన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు స్థానికంగా ఉన్న పింగళి వెంకట్రామిరెడ్డి హాలు నుంచి ఘటోత్సవం, మధ్యాహ్నం 3

కట్టమైసమ్మ బోనాల పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్ గౌతంకుమార్ పటేల్, ఈవో సాంబశివరావు, అర్చకులు సాత్విక్‌శర్మ

గంటలకు గంగతెప్పోత్సవం పూజ, సాయంత్రం ఆరు గంటలకు గావు కళ్యాణం, ఏడు గంటలకు రంగం, 8 గంటలకు పోతరాజుల విన్యాసం ఉంటాయని వివరించారు. నగరంలో ఏ దేవాలయంలో నిర్వహించని విధంగా, ఎంతో అద్భుతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, కట్టమైసమ్మ బోనాలు అంటే నగరంలోని దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలి వస్తారు కాబట్టి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. దేవాలయాన్ని విద్యుద్దీపాలతో, పూలతో అలంకరించటమే కాకుండా, మొక్కులు తీర్చుకునే భక్తులకు సమీపంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటుచేస్తున్నామన్నారు. బోనాలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు భక్తులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

బంజారాహిల్స్ నాలాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త: బంజారా హిల్స్ నాలాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు. రోడ్డు నంబరు 14, లలో తలెత్తుతున్న వరద సమస్యకు గల కారణాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. రోడ్డు నంబరు 3లోని జ్యోతినెస్ట్ నివాసితులు ఫిర్యాదు చేయడంతో రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కేబీఆర్ పార్కు, నందినగర్ మీదుగా బంజారాహిల్స్ నుంచి జలగం వెంగళరావు పార్కులోని చెరువులోకి చేరే వరద కాలువను పరిశీలించారు. పైన 4 మీటర్ల వెడల్పుతో ఉన్న నాలా రోడ్‌నెంబర్ 3 వద్దకు వచ్చేసరికి కొన్నిచోట్ల 2 మీటర్లకే పరిమితమవ్వడాన్ని చూశారు. రోడ్డు నంబరు 14తో పాటు 3 లోనూ నాలాలు కుంచించుకుపోవడాన్ని గుర్తించారు. పైన 4 మీటర్ల వెడల్పుతో ఉన్న బాక్సు డ్రైన్ రోడ్డు నంబరు 3కి వచ్చేసరికి 2 మీటర్ల వెడల్పునకు పరిమితమైంది. అలాగే ఒక మీటరు వెడల్పు ఉన్న పైపు లైను ఏర్పాటు చేయడంతో ఎగువ నుంచి భారీ మొత్తంలో వస్తున్నవరద పోటెత్తే పరిస్థితి

నాలాప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఏ.వి.రంగనాథ్

ఏర్పడుతోందని కమిషనర్‌కు అధికారులు చెప్పారు. బఫర్ లేకుండా చేయడమే కాకుండా నాలాను కూడా ఆక్రమించడం పట్ల కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పైనుంచి చివరి వరకూ నాలా వెడల్పును పరిశీలించి వరద ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఆషాడ బోనాల మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు

కెపిహెచ్బి కాలనీ, జూలై 17, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని సంగీత్ నగర్ శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయ ధర్మకర్త కొమ్ము సత్తయ, అధ్యక్షుడు కొమ్ము రాజ

కొంగల్‌లో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొడంగల్,జులై 17ప్రభాతవార్త:కొడంగల్ తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించారు.ధరఖాస్తుదారులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకుసూచించారు తహశీల్దార్ విజయ్‌కుమార్,డిప్యూటీ తహశీల్దార్ అనిత,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

..జిల్లా ఉపాధ్యాక్షులు నల్లా ఎల్లారెడ్డి

పెద్దేముల్,జులై 17, ప్రభాతవార్త: సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు, న్యాయవాది నల్లా ఎల్లారెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి,రియాజ్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల స్థలాల్లో మార్కౌట్ వేసి ప్రొసిడింగ్‌పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారిగా నెరవేరుస్తు కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళుతోందనిఅన్నారు. నాడు, నేడు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో సిఎంవంశీరెడ్డి సర్కార్ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు. అంతేగాకుండా రుణమాఫీ, రైతు భరోసా, రూ, 500లకే గ్యాస్ సిలెండర్, మహిళలకుఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లాలప్ప, ఇందిరమ్మ కమిటి సభ్యులు షబ్బీర్, యండి. ఫాయజ్, ఆనందచారీ, ఎక్బాల్, కారోబార్ నర్సి రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వ భూముల అమ్మకాలు

పెద్దేముల్, జులై 17, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల స్థలాల కోసం రాజకీయ నాయకులు ప్రభుత్వ భూములను ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్నారని పెద్దేముల్ మండలం మారెపల్లితాండా వాసులు పాండు నాయక్, మోతిలాల్, రవి, అరున్, రాములు, వెంకటేష్, రాంశెట్టి, అశోక్ శంకర్ తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు బ్రతకడానికిప్రభుత్వం భూములు ఇస్తే అట్టి భూములను ఇందిరమ్మఇండ్లస్థలాలకోసంనాయకులు ఇతరులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇండ్లు కట్టుకోవడానికి స్థలంలేని నిరుపేదలకు గ్రామ కంఠం భూమి ఉందని, అట్టి భూమిని వారికి కేటాయించాలని అన్నారు.

రాజ్‌పుత్ మహిళా నూతన కమిటీ ఎన్నిక

కొడంగల్,జులై 17ప్రభాతవార్తకొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామ రాజ్‌పుత్ హిళా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన రాజ్‌పుత్ మహిలా సంఘం సమావేశంలో వికారాబాద్ జిల్లా రాజ్‌పుత్ మహిళా సంఘం అద్యక్షురాలు అనిత భాయ్ అద్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ రాజ్‌పుత్ మహిళా సంఘం అద్యక్షురాలిగా మోతిభాయి,ప్రధాన కార్యదర్శిగా జానకి భాయిలు ఎన్నికైయ్యారు.అలాగే ఉప ప్రధాన కార్యదర్శిగా యశోధభాయ్, సక్కుభాయ్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు శ్యామల గోరిభాయ్,సురేఖ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

..జిల్లా అధ్యక్షులు జయసింహరెడ్డి

శామీర్‌పేట, జూలై 17, ప్రభాతవార్త

శామీర్‌పేట మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయూనియన్ ప్రతినిధులు నిర్వహించారు.గురువారం శామీర్‌పేట మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనిలో జిల్లా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు జయసింహరెడ్డి ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల అధ్యక్షులు తిరుమలేశ్, ప్రధాన కార్యదర్శి కుమార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయసింహరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాడుతున్న సంఘం టిఎస్ యూటిఎఫ్ మాత్రమేనని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే మాత్రం అతి త్వరలోనే దశలవారీగ పోరాట కార్యక్రమాలను చేపడుతామని జిల్లా అధ్యక్షులు జయసింహరెడ్డి స్పష్టం చేశారు. టిఎస్ యుటిఎఫ్‌లో ఉపాధ్యాయులకు సభ్యత్వంను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శామీర్‌పేట మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు తిరుమలేశ్, ప్రధాన కార్యదర్శి కుమార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సేవలోనే జీవితం సార్థకం

మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,జులై 17ప్రభాతవార్త:

ప్రజలకు సేవ చేయడంలోనే జీవితం సార్థకం అవుతుందని,మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్,కొడంగల్ లయన్స్‌క్లబ్ ఫౌండర్ గురునాథ్‌రెడ్డి అన్నారు.గురువారం రాత్రి పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్‌క్లబ్ 37వ ఇనిస్టాలేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు.సమాజంలో ప్రతిఒక్కరూ సేవా భావదంతో మెలగాలన్నారు.సమాజానికిఉపయోగపడేవిధంగా జీవించాలన్నారు.

కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు.ఉచిత కంటి దైద్య శిబిరాలు,దంత వైద్యశిబిరాలు,రక్తదాన శిబిరం,ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం ,మొక్కలు నాటడం,చెవిటివారికి వినికిడి మిషన్ల పంపిణీ తదితర కార్యక్రమాలతో పేదలకుసేవ చేసినట్లు తెలిపారు.భవిష్యత్తులో లయన్స్ క్లబ్‌సేవలనుమరింత విస్తరించాలన్నారు.కలయన్స్‌క్లబ్ ఇనిస్టాలేషన్ అధికారిగా జిల్లా పూర్వ గవర్నర్ నటరజ్,ఇనిస్టాలేషన్ కమిటీ చైర్మేన్‌గా ముద్దప్ప దేశ్‌ముఖ్,ఇండక్షన్ అధికారిగా మృత్యుంజయ వ్యవ హరించారు. కార్యక్రమంలో కొడంగల్ లయన్స్‌క్లబ్ సభ్యులు దాస ప్పయాదవ్, రాంరెడ్డి,వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్,లోకూర్తిజయతీర్దాచారీ, ఏన్గుల భాస్కర్,శ్రీకిషన్‌రావు,శివరాజ్ పాటిల్,మునీర్ ఎ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ప్రమాణం:

కొడంగల్‌లయన్స్‌క్లబ్‌నూతన అద్యక్షులుగా మురహరి వశిష్ట,కార్యదర్శిగా వడ్డేభీంరాజ్,కోషాధికారిగా వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు

నిందితులను శిక్షించాలంటూ కెవిపిఎస్ ధర్నా

వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

తాండూరు నియోజకవర్గంలో దళితులపై రోజురోజుకు దాడులు పెరిగాయని కేవీపీఎస్ ఆందోళన వ్యక్తం చేసింది. దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు జరుపుతున్నారంటూ ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు చట్టరీత్యా చర్యలు చేపట్టడంలో వెనకంజ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం సబ్‌కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టింది. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ యాలాల మండలం జుంటుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పెండ్యాల వెంకట్‌రాంరెడ్డి దళితులపై కులం పేరుతో ధూషించారని గుర్తు చేశారు. పెండ్యాల శ్రవణ్‌రెడ్డి పొలంలో ట్రాక్టర్ రోటవేటర్‌తో దున్నినందున దళిత రైతు నెత్తి వెంకటప్ప కుటుంబీకులను ఫోన్‌లో బెదిరించిన ఆడియో బయటపెట్టినా ఇంత వరకు చర్యలు చేపట్టలేదన్నారు. దాడి జరిగిన వెంటనే ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపకుండా కాలయాపన చేయడం శోచనీయమని వాపోయారు.

ఈ సంఘటనపై విచారణ జరిపి వెంకట్‌రాంరెడ్డిపై కఠినంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఆయన అరాచకాలు చాలా చేశారని గుర్తు చేశారు. దళితుల పట్ల అనుచితంగా వ్యవహరించారని తెలిపారు. దాడులు, దౌర్జన్యాలు ఆయనకు సర్వసాధరణమని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పలుకుబడి ఉన్న వెంకట్‌రాంరెడ్డిని చట్టపరంగానే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. పోలీసులు తననేమీ చేయలేరని ఆయన పలుమార్లు బహిరంగంగా వ్యాఖ్యానించడం చూస్తుంటే పోలీసు వ్యవస్థపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు పేర్కొన్నారు. జుంటుపల్లిలో తన అనుచరులతో మరోసారి దాడి చేసేందుకు రంగం సిద్ధం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తకారుతో ఢీకొట్టి లేకుంటే విద్యుత్ షాక్ పెట్టి చంపేస్తామని భయపెట్టారని వారు ఆరోపించారు. దళితులపైన, దళిత, గిరిజన మహిళలపైన ఆయన అనుసరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందని, ఆయనను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని వారు సబ్‌కలెక్టరేట్‌లో డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్‌కు మెమోరాండం సమర్పించారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఎస్సీ ఎస్టీ కేసులను నీరుగార్చే యత్నం చేస్తున్నారని, ఇటీవల జరిగిన ఈ కేసుల విచారణకు ప్రత్యేక అధికారిని నియమించాలని వారు కోరారు. తమకు న్యాయం చేయలేని పరిస్థితిలో మరోసారి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల సురేష్, కృష్ణ, నెత్త పకిరప్ప, నెత్తి నర్సింహులు, బల్ల పకీరప్ప, బెడేం అంజిలప్ప, గౌరీ చిన్న హనుమంతు, బొంతు లక్ష్మప్ప, జీ.ఆనందం, బల్ల రాములు, దప్పు పకిరప్ప, శంకర్, కర్ని రాజు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

షాబాద్, జులై 17, ప్రభాతవార్త: మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ ఫలాలు తీసుకువచ్చిందని అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి పథకంలో వారికి వడ్డీ లేని రుణాలు అందిస్తోందని టీ.పీ.సి.సి,మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అశ్వాక్ అలి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలుతీసుకువచ్చిందని తెలిపారు.మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి, మరో 10 మందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉండాలన్నారు. మహిళలకు ప్రాధాన్యత కల్పించేందుకే ప్రభుత్వంవారిపేరుపై రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ చేస్తుందన్నారు. కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం మని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లోన్ బీమా, ప్రమాద బీమా వంటిపథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందనిగుర్తుచేశారు.03టీ.పీ.సీ .సి,మైనార్టీ సెల్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అశ్వాక్ అలి .

బోనాల ఊరేగింపులో మెరిసిన పట్టణం

భక్తి, భవ్యతతో పోచమ్మ బోనాలు

కొత్తూరు, ప్రభాతవార్త, (జులై17) :

మున్సిపాలిటీ పరిధిలో గురువారం పోచమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పెద్దల సమన్వయంతో మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మందోని బాయి మైసమ్మ ఆలయం నుండి పోచమ్మ అమ్మవారి ఆలయం వరకు కనుల పండువగా భారీ ఊరేగింపు తీశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఫలహారం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈఊరేగింపులో పలువేషధారణలతో కళాకారులు నృత్య ప్రదర్శనలు చేసి, పల్లకీలు, బీరాలు, దప్పుల మేళంతో యువకులు సందడినిపెంచారు. భక్తులు అమ్మవారికి పూజలు చేస్తూ శోభాయాత్రను శుభవర్ధకంగా మలిచారు. కాంగ్రెస్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు యువకుత ఆనందోత్సాహాలతో భారీ ఊరేగింపుగా తరలివెళ్లారు. స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను మరింత ఆధ్యాత్మికంగా, ఉత్సాహభరితంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.సుదర్శన్ గౌడ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ మాదారం నర్సింహ్మ గౌడ్, పెంటనోల యాదగిరి గౌడ్, తేజేశ్వర్, వెంకటేష్ గౌడ్, టి.శ్రీనివాస్ రెడ్డి, జె.శివ, బండి కృష్ణ, జాంగీర్ జీ, సిటీకేబుల్ వెంకటేష్, బి.రఘు, బండి రాము, అనిల్, కేటీఎం సాయి, కుమార్ యాదవ్, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

డబ్బులు డిమాండ్ చేసిన ముగ్గురిపై కేసు

ఘటకేసర్, జూలై17,ప్రభాతవార్త:

భవన నిర్మాణదారున్ని డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడిన ముగ్గురిపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. బాధితుని ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. వివరాలలోకి వెళ్తే.. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో జగదాంబ థియేటర్ ఎదురుగా సర్వేనంబర్ 136/పిలోని తన స్థలంలో పి.నరసింహచారీ ఒభవనం నిర్మిస్తున్నాడు. అనుమతికి మించి 3వ అంతస్థు నిర్మిస్తున్నావని వేణు అనే వ్యక్తి వచ్చి తాను టివి10 విలేకరినని, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రెసిడెంట్‌నని పరిచయం చేసుకున్నాడని అతని వెంట సుందర్, కార్తీక్ అనే వ్యక్తులు కూడా ఉన్నారని భాధితుడు పోలీసులకు తెలిపారు. 3వ అంతస్థు నిర్మాణంపై మాట్లాడి తమ సంఘంలో ఇంకా 8 మంది సభ్యులు ఉన్నారని ఒక్కొక్కరికి రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వలేనని చెప్పడంతో నీసంగతి చూస్తామని చెప్పి వెళ్లారని ఈనెల 15వ తేదీన సుందర్ సెల్‌ఫోన్ నుంచి మ్యాటర్ పంపిబెదిరించారన్నారు. ఈనెల 16న ఫోన్ చేసి సెటిల్‌మెంట్ చేసుకోవాలని టివి10 వేణు అసలు వినడం లేదని డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేశారని ఫిర్యాదు చేయగా బాధితుడు అందించిన ఆధారాలతో వేణు, సుందర్, కార్తీక్‌లపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్,జూలై17 ప్రభాతవార్త ః లారీడీ కొట్టినరోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కికక్కడే మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా చేగుంటకు చెందిన రాములు (55) కరెంట్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. పనిలో భాగంగా నగరంలోని నాచారం వెళ్లి అక్కడ పనులు ముగించుకుని గురువారం బైక్ మీద గ్రామానికి వెళుతున్నాడు. మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద 44వ జాతీయ రహదారిపై అతనిని లారీ డీ కొట్టింది. అతడిపై నుండి ట్యాంకర్ లారీ వెళ్లడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం మార్చురికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జులై17) : మండల పరిధిలోని హాజీపల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, షూ, టై బెల్టులు, బోర్డులు అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోనే పేదల తలరాతలు మారుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నూతన విదా విధానాన్ని తీసుకువచ్చి నరేంద్రమోదీ విద్యాభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు, టీచర్లు, పోలీసులుగా అయ్యి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకువస్తామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోపీనాథ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ స్వాతి, నాయకులు ఇస్నాతి గంగాధర్, మోహన్‌సింగ్, చేగు సుధాకర్, చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి, రాజు నాయక్, సింగారం ప్రశాంత్, ఇస్నాతి ధరణీధర్, కటికె నవీనన, సింగారం రఘు, మహేశ్వరం నరసింహులు,రాజు,పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

గ్రామాల రవాణా మార్గాలకు మహర్దశ

కొత్తూరు, ప్రభాతవార్త, జులై17 : గ్రామీణప్రాంత రోడ్డు రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువార కొత్తూరుమున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్, చేగూరు, మక్తగూడ నుండిశంషాబాద్‌మండలం పిల్లోని గూడ వరకు రూ.8 కోట్ల 9 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు దశ దిశ మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా సీఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన నిధులతో పిల్లోగూడ నుండి తిమ్మాపూర్ రైల్వే గేటు, నానాజీపూర్‌కు బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జడ్పీటీసీ తన్వీ రాజు, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హనిరాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, నేతలు శేఖర్ రెడ్డి, ప్రభాకర్, దయానంద్, దర్శన్, అందె మోహన్, బాలశౌరి రెడ్డి, చంద్రారెడ్డి, శ్రవణ్ గౌడ్, కిరణ్ గౌడ్, విజయ్‌పాల్ రెడ్డి, ఎమ్మె సత్తయ్య, సురేష్ గౌడ్, శివ శంకర్ గౌడ్, జగన్,రాందాస్‌నాయక్,శ్రీహరి,కొమ్ముకృష్ణ,జంగనర్సింలు,కుమార్‌స్వామి గౌడ్,నర్సింలు, నవీన్, సాయి, యాదయ్య, బుచ్చయ్య లు పాల్గొన్నారు.

చందనవెల్లిలో కమ్యూనిటీ ఫెస్ట్ సుస్థిర జీవనోపాధి

షాబాద్, జూలై 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని చందనవల్లి గ్రామంలో గురువారం కమ్యూనిటీ ఫెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సుస్థిర జీవనోపాధి, గ్రామీణ అభివృద్ధికి నూతన ఒరవడిపై అవగాహన కల్పించారు. చందనవెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ, మైక్రోసాఫ్ట్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థల సహకారంతో గ్రామంలో కమ్యూనిటీ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి భాగస్వామిగా 8మంది మహిళలు, 8మంది యువతల వర్కింగ్ యూనిట్లు రైతు బజార్ షెడ్, 8 షెడ్ నెట్లు, డెయిరీ ఫామ్, సోలార్ ఇన్నాలేషన్‌లు మొత్తం 13కేడబ్లు, గ్రామ పంచాయతీ - 5కేడబ్లు, ఎస్. హెచ్. జీ భవన్ - 3కేడబ్లు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ - 5కేడబ్లు వంటి ఆస్తులు గ్రామ మహిళలు, యువత, రైతులకు ఆర్థిక స్వావలంబనకోసం అందజేయడం జరిగిందన్నారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడతాయని, అలాగే మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. స్కూల్ లో స్పోర్ట్స్ కిట్ ఇచ్చారు.మైక్రోసాఫ్ట్ చందన్, హర్ష, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీఈవో రేఖ శ్రీనివాసన్, సీనియర్ మేనేజర్ భరత్, మేనేజర్లు కె. రాములు, సాయి కృష్ణ, మహేశ్వరి, గ్రామ అభివృద్ధి కమిటీ నేతలు ప్రభాకర్ రెడ్డి, బోనాల వెంకటయ్య, శ్రీకాంత్ రెడ్డి, చెవెళ్ల స్వామి, మల్లేశ్,హరిచరణ్,యాదయ్య, కృష్ణ గౌడ్, రామచందర్, వడ్ల రాఘవాచారి, పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభం..

దుద్యాల్, జులై 17, ప్రభాతవార్త: పరిగి నుండి దుద్యాల్ మండల కేంద్రానికి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. గురువారం నాడు కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య లు ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఏర్పడి దాదాపు 3 ఏళ్లు కావస్తున్న బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు విద్యార్థులు ప్రైవేట్ వాహనాల ను ఆశయించి ప్రయాణాలు సాగించే వారని ఇక నుండి ఆ సమస్యతీరిందని అన్నారు. బస్సుసౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని పలుమార్లు అధికారుల ఎ కోరామనిమండలవాసుల ఇబ్బందుల ఎ పూర్తిగా వివరించామన్నారు.దానితోపాటుపాఠశాలసమయంలోబస్సులు అందు బాటులో లేకపోవడంతోవిద్యార్థులకు తీవ్రఇబ్బందులు కలుగు తున్నాయని,ప్రైవేట్ వాహనాలలో వెళ్తే సమయానికి వెళ్లలేకపోతున్నారని విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మండల కేంద్రానికి బస్సు రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కృష్ణ, శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, అనంతయ్య, ఖాజ, ఖలీల్ పాషా, సత్యనారాయణ, వెంకట్ రాములు, శ్రీకాంత్, అనిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేల రూపాయల పెట్టుబడితో వ్యవసాయం

తలకొండపల్లి జూలై 16 ప్రభాతవార్త:ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రైతులు ఎంతో ఉత్సాహంగా వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి తమకున్న పొలాలను చదును చేసి పంటలు వేశారు. తుదకు వర్షాలు రాక వేసిన పంటలు ఎండిపోతుండడంతో వాన రాక కోసం రైతన్నలు ఎదురుచూపులు చూస్తున్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు దుక్కులు చదును చేసి మొక్కజొన్న, పత్తి, కంది, జొన్న పంటలను వేసుకున్నారు.వర్షాకాలం జూన్ మాసం ఆరంభంలోఎంతో ఉత్సాహంగాఉన్నరైతులుప్రస్తుతంపంటలు ఎండిపోతుం డడంతోఎంతోఆవేదనకు గురవుతున్నారు. మండలంలో సుమారుగా మొక్కజొన్న 100,500 ఎకరాలు, పత్తి 2700 ఎకరాలు, జొన్న 225 ఎకరాలు, కంది 85 ఎకరాలు, వరి ఒక వెయ్యి ఎకరాల్లో సాగు చేసినట్లు మండల అధికారులు తెలిపారు. రైతులు వేసుకున్న మొక్కజొన్న పంటలు ఇప్పటికే 60 శాతం మేర ఎండిపోయే పరిస్థితి నెలకొంది. మండలంలోని చుక్కాపూర్, మెదక్‌పల్లి,రాంపూర్,జంగారెడ్డిపల్లి

స్వంతఇంటి కలసాకారం చేస్తున్న ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసునతన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట,జూలై17,ప్రభాతవార్త : ప్రతి కుటుంభానికి స్వంత ఇంటికోసం కలకంటారని ఆ కలను ప్రభుత్వం సకారం చేస్తున్నారని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలు యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని గుల్లగూడలో ఇందిరమ్మ ఇంటి నిర్మిణానికి ఆయనభూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో ప్రత్యేక చొరవచూపుతోందని అబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహకారినికి కొంత శ్రమను జోడించి నిర్మాణం చేయించుకోవాలని సూచించారు. పనులు ప్రారంభించని వారు నిర్ధేశించిన గడువులో పనులు ప్రారంభించాలని చెప్పారు. ఇళ్ళ బిల్లులు నిర్మాణ స్థాయిని బట్టి చెల్లిస్తారని ఇందులో ఏలాంటి పైరవీలకు తావులేదని అన్నారు. ఏప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చర్మన్లు రాంరెడ్డి, గీతాసింగ్, మాజీ సర్పంచ్‌లు రావుగారి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాయకుడు కందాడ నాగిరెడ్డి, ఎంపిటిసీ ఇక్బాల్, డైరెక్టర్ ఖదీర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దౌల్తాబాద్,జూలై 17,ప్రభాతవార్త:

ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని మండలపరిదిలోని ఈర్లపల్లి గ్రామపంచాయితీ కార్యదర్శి బసంత్ అన్నారు.ఈ సంధర్భంగా పంచాయితీ కార్యదర్శి బసంత్ మాట్లాడుతూ... ప్రజలు ఎవరికివారు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వర్షాకాలంలో ఎలాంటి అంటూవ్యాధులు సోకకుండా ఉండేందుకు ఎవరికివారు ప్రత్యేక శ్రద్ధవహించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.తడి,పొడి చేత్తను గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌లో వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజికవేత్త రుద్ర శంకర్‌కు ఘనసన్మానం

నందిగామ జులై 17 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ సామాజిక వేత్త రుద్ర శంకర్ను గురువారం మక్తగూడ, పిల్లోనిగూడ గ్రామస్తులు సన్మానించారు. గతంలో ఉన్న ఉమ్మడి మండలం మక్తగూడ పిల్లోని గూడ మధ్యలో ఉన్న వాగుపై సొంత ఖర్చులు వెచ్చించి వంతెన నిర్మించి చుట్టుపక్కల గ్రామాల వారికి రాకపోకలు సాగించేందుకు అప్పట్లో రుద్ర శంకర్ మెరుగైన సౌకర్యం కల్పించారు. ఇదేవంతెనపై ప్రభుత్వం శాశ్వతమైన బ్రిడ్జి నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రుద్ర శంకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కు, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల గ్రామస్తులు రుద్ర శంకర్ గతంలో చేసిన సేవలను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, పిల్లోనిగూడ మాజీ సర్పంచ్ కర్రె బుచ్చమ్మ, కే నర్సింలు, మహేష్, రమేష్, బాలు, సి నరసింహులు, మక్తగూడ మాజీ ఉపసర్పంచ్ వడ్డే శేఖర్, మాజీ ఉపసర్పంచ్ డి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు బోకుల రాజు, కాట్న మల్లేష్, ఎలుగర శ్రీను తదితరులున్నారు.ఫోటో రేట్ అఫ్ 02: రుద్ర శంకర్ను అభినందిస్తున్న రెండు గ్రామాల ప్రజలు.

ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామస్తులు

నందిగామ జులై 17 ప్రభాతవార్త: నందిగామ మండలం చేగూరులో ఎన్నో ఏళ్లుగా హై టెన్షన్ విద్యుత్ వైర్లతో వణికిపోయిన గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదకర విద్యుత్ వైర్లు తొలగించడం పట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, ధరూర్ సతీష్ పాటిల్, కావలి భీమయ్య, రాజశేఖర్, కంచరాజు, అన్నారం శివయ్య, మంకాల రవి, ఎం నరేందర్, బియ్యని రాజు, బలిజశివ, కంచే వంశీ, అన్నారం బన్నీ , మంగలి నరేష్ తదితరులు ఉన్నారు.ఫోటో రైట్ అప్ 03: ఎమ్మెల్యేను సన్మానించిన చేగూరు గ్రామస్తులు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

కేశంపేట జులై 17 ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ మేనకోడలు హరిణి ప్రియ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలు, టైలు, బెల్ట్, స్లేట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్య వాలంటరీ గా పనిచేస్తున్న లావణ్య కు ఒక నెల వేతనం 5000 వేల రూపాయల ను చెక్కు రూపంలో అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు బాత్రూంలు లేవని బాత్రూంలు కట్టించాలని ఉపాధ్యాయులు కోరడంతో సానుకూలంగా స్పందించి కట్టిస్తానని చెప్పడంతో శ్రీశైలం గౌడ్ కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. విద్య పై ఉన్న మమకారంతో తన మేనకోడలు జ్ఞాపకార్థం విద్యార్థులకు చదువుకు కావలసిన సామాగ్రిని సమకూరుస్తూ విద్యార్థుల అవసరాలను తీర్చుతూ గ్రామానికి సేవ చేస్తున్న శ్రీశైలం గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాజు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ మన్మధ రెడ్డి, జగత్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, సురేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరి శంకర్, నికిలి రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

కేశంపేట జూలై 17 ప్రభాతవార్త : నేటి విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని సంతాపూర్ యువ నాయకుడు సాజిద్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దూరంగా ఉండటంతో చిన్నారులకు రాకపోకల కు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతుండడంతో విషయం తెలుసుకున్న సాజిద్, విద్యను అందరికీ సమానంగా పంచాలన్న మంచి ఆలోచనతో విద్యార్థులకు తన వంతు సహాయాన్ని చేయాలన్న ఆలోచనతో తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తీసుకొనితానుస్వయంగా ఖర్చులు భరిస్తూ విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు బంగారంలా ఉండడం కోసం ఆటో సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. సాజిద్ తీసుకున్న ఈ సమాజ ప్రయోజనాత్మక నిర్ణయం గ్రామస్తుల అందరి చేత శభాష్ అనిపించుకుంది. విద్యే భవిష్యత్ అని నమ్మి, చిన్నారుల చదువులు ముందుకు సాగేందుకు చేపట్టిన ఈ మంచి కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. విద్యపై ఉన్న మమకారంతో విద్యార్థులకు ఆటో సౌకర్యాన్ని కల్పించిన సాజిద్‌కు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలుతెలిపారు.మాజీసర్పంచ్‌లువరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, రాములు, గ్రామప్రముఖులుచంద్రశేఖర్,రాజు,మహిపాల్, నర్సి రెడ్డి, నరేశ్, మైసయ్య,జంగయ్య,బాలరాజువిద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిసిసేన గ్రామ కమిటీ ఎన్నిక

జిల్లేడుచౌదరిగూడెం,జులై,17, ప్రభాతవార్త:

జిల్లెడుచౌదరిగూడ మండలంలోని పెద్దఎల్కిచర్ల గ్రామంలో గురువారం బీసిసేన గ్రామ కమిటీనిఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగాపవన్‌కుమార్,ఉపాధ్యక్షుడిగా కర్తీక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు మండల అధ్యక్షుడు చెన్నయ్య నియమక పత్రాలను అందజేశారు. బీసిసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ



చేవెళ్లలో మహిళ సంఘాలకు నాలుగు కోట్ల 96 లక్షల రూపాయల బ్యాంకు రుణాలను అందజేస్తున్న చేవెళ్ళ ఏమ్మేల్యే కాలే యాదయ్య

ప్రతి మహిళా శక్తి వంతురాలుగా ఎదగాలి చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

చేవెళ్ల, జూలై 17, ప్రభాతవార్త:
మహిళలకు వడ్డీలేని రుణాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతి మహిళను శక్తి వంతురాలుగా ఎదుగాలనిచేవెళ్ళ ఏమ్మేల్యే కాలే యాదయ్య పిలునిచ్చారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబురాలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఆనందరం ఇందిరమ్మ ద్వాక్రా మహిళలను శాలువాలతో సన్మానం చేశారు. ఇందరా మహిళా శక్తి సంబురాల్లో భాంగంగా చేవెళ్ళ ఏమ్మేల్యే కాలే యాదయ్యకు బొట్టు పెట్టి, హరితి ఇచ్చి పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో అహ్వానించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఏమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజవర్గంలోని మహిళలకు స్వయం సంహాయక ఉపాధి సంఘాలకు విఎల్ఆర్ ద్వారా రుణాలను అందజేస్తున్నామన్నారు. మహిళలు అర్ధికంగా ఎదుగెందుకు నాలుగు కోట్ల 96 లక్షల రూపాయలనఉ బ్యాంకు రుణాలు, 41 కోట్ల 10 లక్షల రూపాయలను మహిళా ద్వాక్రా సంఘాలకు అందజేశామన్నారు.
స్వయం ఉపాధి కోసం ద్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.మహిళ సంఘాల అభివృద్ధికి సిఎం రెవంత్‌రెడ్డి ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని, ఆర్ధికంగా మహిళలు ఎదిగినప్పుడే మహిళా శక్తి సాసద్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాయల సంస్థ చైర్మన్ మదుసూదన్‌రెడ్డి,డిఆర్‌డిఎ పిడి శ్రీలతరెడ్డి,ఎపిడి జోజప్ప,డిపిఎం జయశ్రీ, అర్డిఓ చంద్రకళ, చేవెళ్ల ఎపిఎం శోభ, మున్సిపల్ కమీషనర్ వెంకటేశం, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ బి.రాములు, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి,చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,ఉరేళ్ల మాజీ సర్పంచ్ జాంగీర్,నియోజకవర్గంలోని ద్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని ఆర్టీసీ ఉద్యోగులు

-బస్సుడ్రైవర్,కండక్టర్‌లనుకంట్రోల్‌చేయలేని కంట్రోలర్..
-ఉద్యోగులపై అజమాయిషీ లేని డిపో మేనేజర్..

ఎ బస్సులో ఎక్కేందుకు పరుగులు తీస్తున్న ప్రయాణికులు

వికారాబాద్,జులై17,ప్రభాతవార్తః
కాఫీలుతాగారా..టిఫినీలు తిన్నారా. .అనే హాస్య సన్నివేశం ఓ సినిమాలో కనిపిస్తుంది. అదే తంతు వికారాబాద్ ఆర్టీసీ బస్సు ప్రాంగణంలో ప్రతినిత్యం అగుపిస్తుంది.
ఈతంతు ఎవరో చేస్తారు అనుకుంటే పొరపాటే. నిత్యం ఆర్టీసీ బస్సులు తోలేబస్సు డ్రైవర్‌లు, కండక్టర్‌ల నోటి వెంట అదేవినిపిస్తుంది.వినిపించడమే కాదు..నిత్యం అదే పనిలో నిమగ్న మవుతూ దర్శనమిస్తారు. వికారాబాద్ ఆర్టీసీ బస్సు ప్రాంగణానికి ఉదయం వేళల్లో వెళ్తే చాలు కాఫీలు, టిఫినీ లు చేస్తూ బస్సు డ్రైవర్లు, కండక్టర్లు కనిపిస్తారు. ప్రయాణ నిమిత్తం బస్సు ప్రాంగణానికే బస్సుల కోసం ఆదరా బాదరాగా వచ్చే ప్రయాణికులు ఆర్టీసీ ఉద్యోగులను చూసి కాస్తా ఆశ్చర్యానికి గురవుతున్నారు.బస్సు ప్రాంగణం ఆవరణలో బస్సులు ఉంటాయి కానీ..బస్సులు తోలే డ్రైవర్లు,కండక్టర్లు మాత్రం పక్కనే ఉన్నక్యాంటిన్‌లో తాఫీగా కాఫీలు ..టిఫినీలు చేస్తూ కబుర్లు చెప్పుకొంటూ కనిపిస్తారు. కాఫీలు, టిఫీనీలు, కబుర్లు పూర్తయిన తర్వాతే..రూట్ మ్యాప్ రిజిస్టర్‌లో కండక్టర్లు నమోదు చేయడం జరుగుతుంది. అక్కడే ఉన్న కంట్రోలర్‌కు బస్సు ఎప్పుడు వెళ్తుందని ప్రయాణికులు అడిగితే. .పొంతనలేని సమాధానాలుచెబుతాడు. బస్సులుపోకున్నా..ఇప్పుడేబస్సు పోయిం దంటూ ప్రయాణికులను తప్పుదోవ పట్టిస్తాడు. కొందరు ఆయన మాటలు నిజమేనని భావించి తదుపరి బస్సు ఎప్పుడు వస్తుందని అడిగితే..దానికి సరైన సమాధానం కంట్రోలర్ నుంచి లభించదు. అసలు విషయం ఏమిటంటే..కండక్టర్, డ్రైవర్లను కంట్రోలర్ కంట్రోల్ చేయలేని పరిస్థితి. కంట్రోలర్‌ను డిపో మేనేజర్ పట్టించుకోలేని పరిస్థితి. దీంతో ప్రతినిత్యంఉదయంవేళల్లో సమయానుకూలంగా బస్సులు తోలక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి నెలకొంది.

అన్ని గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణం

ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి..

దోమ,జులై 17 ప్రభాతవార్త.మండలములోని అన్ని గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లుపర్గి ఎమ్మెల్యే తమ్మగారి రాంమోహన్‌రెడ్డి అన్నారు.గురువారం నాడు దోమ మండల పరిదిలోని దాదాపూర్‌మీదుగా పరిగి మండలము గడిసింగాపూర్ నుండి గండీడ్ మండలము రంగారెడ్డిపల్లి గ్రామము వరకుడబుల్‌రోడ్డు నిర్మాణంనకు భూమిపూజ చేశారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ గతంలో 2014లో నేను ఎమ్మెల్యేగా ఉన్నసమయములోఇదేరోడ్డునుసింగల్‌రోడ్డునిర్మాణంనకు నిదులు మంజురు చేయడం జరిగిందని,ప్రస్తుతం డబుల్ రోడ్డు నిర్మాణంనకు 75 కోట్లతో రోడ్డుపనుల ప్రారంభంకానునట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిద్వారా హమ్‌పథకం ద్వారా ప్రతి గ్రామానికి బిటి రోడ్లనిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు.పరిగి నుండి వికారాబాద్,పరిగి నుండి షాద్‌నగర్ 4 లైన్లరోడ్లు నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి గ్రామములో సిసి రోడ్ల నిర్మాణంనకు 20 లక్షలనుండి 50 లక్షలకు పెంచడము జరిగిందని అన్నారు.నియోజక వర్గానికి ఇప్పటి వరకు 3500 ఇందిరమ్మఇండ్లు మంజురు చేయడం జరిగిందని రాబోయే రెండు నెలల్లో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లుమంజురుచేయడం జరుగుతుందని తెలిపారు.స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని,ప్రజా సంక్షేమమేధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నందున కాంగ్రెస్‌పార్టీకి ప్రజల మద్దతు అవసరమని అన్నారు.ఈ కార్యక్రమములోదోమమండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాలి విజయ కుమార్‌రెడ్డి,పరిగిమార్కెట్‌కమిటిచైర్మెన్‌వరుశురాంరెడ్డి,దోమ పిఎసిఎస్ చైర్మెన్ యాదవరెడ్డి,బ్లాక్‌అధ్యక్షులు భరత్‌కుమార్,మహిళా సమాఖ్యఅధ్యక్షులు అనుసూయమ్మ,పరిగి మార్కెట్‌కమిటిడైరెక్టర్‌లు ప్రబాకర్‌రెడ్డి, శాంత్‌కుమార్, బద్రి,డి సి సి ఉపాధ్యక్షులురాములునాయక్,కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, బంగ్లయాదయ్యగౌడ్, బాల్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ అదికార ప్రతినిదిరమేశ్‌గౌడ్,గ్రామఅధ్యక్షులుశేఖర్,నాయకులుమహమ్మద్, రవినాయక్,చందర్,గురు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనులకుఅండగా అపర్ణ పరిశ్రమ

దీక్షలను విరమింప చేసిన మర్రివాగు రాజు, అడ్వకేట్ కృష్ణ

చేవెళ్ల, జులై 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండకల్ తండావాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారంతో విరమించారు. ఈ సందర్భంగా మర్రివాగు రాజు, అడ్వకేట్ కృష్ణలు నిమ్మరసం ఇచ్చి దీక్షలనువిరమింపజేసిమాట్లాడారు.మేము గత రెండు సంవత్సరాలుగాకొమ్మారెడ్డి విక్రమ్ రెడ్డితో ఏర్పడిన సమస్యలకారణంగాకోర్టు,వివిధ రాజ్యాంగబద్ధ సంస్థలను, ప్రభుత్వ శాఖలు, రాజకీయపార్టీలను ఆశ్రయించవలసి వచ్చిందన్నారు. ఈక్రమంలో అనేకమందికొండకల్ గ్రామపెద్దలు, న్యాయవాదులు, వివిధరాజకీయ పార్టీలు, శ్రేయోబిలాషులు, ప్రభుత్వ అధికారులు సహకరించారని, అందరి సహకారం లోని మేము మా సమస్యను అపర్ణ కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరిగిందన్నారు. అపర్ణ పరిశ్రమపై చేసిన ఆరోపణలకు విచారము వ్యక్తం చేస్తున్నామని,ఇకపైఅటువంటిఆరోపణలుపునరావృతం కాబోవున్నారు. గత రెండేళ్లలో గ్రామంలో గుడి నిర్మాణం వంటిఅభివృద్ధికార్యక్రమాలుఅపర్ణ కంపెన చేపట్టడం జరిగిందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కీసర,జులై17,ప్రభాతవార్తఃఫీడర్ నిర్వహణ,పీఎంఐ,చెట్ల కొమ్మల కింద ఫీడర్లపై తెగిపోవడంతో పలు ప్రాంతాల్లో శుక్రవారం (నేడు) విద్యుత్ సరఫరాకు అంతరాయంకలుగుతుందని కీసరవిద్యుత్ ఏఈ ఎస్,మురళీక్రిష్ణ తెలిపారు.రాంపల్లిదాయర ఎస్ఎస్ నుండి ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు,11 కెవి కరీంగూడ ఏజిఎల్‌ఫీడర్‌ప్రాంతంలోనిజాఫర్‌గూడ,తుర్కదాయర ,బాలవికాస్, దాయర గ్రామం ఏజిఎల్ సేవలు రాంపల్లిదాయర ఎస్ఎస్ నుండి మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 11 కెవి వన్నిగూడ ఏజిఎల్ ఫీడర్‌లోని వన్నిగూడ,బోగారం ఏజిఎల్ క్రషర్‌కంపెనీలు,వన్నిగూడ ఏజిఎల్,బర్సిగూడ ఏజిఎల్,తిరుమల కాలేజీ,వివేకానంద కాలేజీలలో విద్యుత్ సరఫరాలకు అంతరాయం కలుగుతుందని ఏఈ తెలిపారు.

జాడలేని జోరువాన...అన్నదాత ఆందోళన

నెల గడిచినా కురవని భారీ వర్షం, ఇతర పంటలపై తీవ్ర ప్రభావం,



,మోత్కుపల్లి గ్రామంలో వర్షాలు లేక ఎండిపోతున్న పత్తి పంట

కోట్‌పల్లి,జూలై 17,ప్రభాతవార్త; నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చాయని మురిసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వానకాలం ప్రారంభంలో కురిసిన పత్తి విత్తనాలు వేసిన అన్నదాతలు...ఇప్పుడు మొగులు వైపు ఎదురు చూస్తున్నారు. నీరులేక సగానికిపైగా విత్తనాలు ఎండిపోగా..మొలకెత్తిన వాటిని కాపాడుకునెందుకు బిందెలు,చెంబులు, లోటలతోతడి అందిస్తున్నారు.వానకాలం ప్రారంభమై నెల పైన గడిస్తున్నాఒక్కగట్టివర్షంపడకపోవడంతోఐతన్నలు ఆందోళన చెందు తున్నారు. కోట్‌పల్లి మండలంలో దాదాపు 14,500,ఎకరాలపైగా పత్తి, 2300,వందల పైగా కంది, 400,పైగా పసుపు, పంటలు వేశారు. కానీ మండలంలో సాధారణ వర్షపాతంలో సగం కుడా కురవకపోవడంతో సాగు చేసెందుకు తండ్లాడుతున్నారు. వారం రోజుల కిందట అక్కడక్కడా జల్లులు కురుస్తున్నా...వంటలు సాగయ్యే భారీ వర్షం కోసం ఎదురుస్తున్నారు. మండలంలో జూన్ మాసంలో భారీ వర్షం కురవడంతో పత్తి,పసుపు, కంది, ఇతర పంటలు వేశారు. వానకాలంలో ఎక్కువగా సాగు చేసే పెసర, మునుము, పంటలు విత్తనాలు వేయలేరు. వర్షం సాధారణంగా లేకపోవడంతో పంట పోల్లాలోనే పత్తి గింజలు భూమిలోనే ఎండిపోయాయి. మరోసారి గింజలు పెట్టేందుకు రైతులకు వర్షం కురవకపోవడం పరిస్థితి నెలకోంది. ఎప్పటిలాగే ఈసారి మండలంలో పత్తి పంట ఎక్కువగా సాగువుతున్నది. ఇలా సాగైన భూమిలో 90, శాతం వరకు రైతన్నలు పత్తి పంటలు సాగు చేశారు. కానీ సమయానికి వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్తితి నెలకోందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం కలిసి రాక...చిన్నబోతున్న చెరువులు, కుంటలు,కోట్‌పల్లి మండలంలోని ప్రస్తుత వానకాలం కలిసిరావడం లేదు. జూన్ మొదటి వారంలో రుతుపవనాలు ప్రవేశించి జూలై కల్లా విస్తరంగా వర్షాలుకురవాల్సీ ఉంది.మరో 15 రోజుల్లో ఆగస్టు వస్తున్నప్పటికి మండలవ్యాప్తంగా ఇంకా భారీవర్షాలుపడలేదు. వర్షాలులేకచెరువులు, కుంటలు చిన్న బోతున్నాయి. ఆకాశానకారు మబ్బులు ఊరిస్తున్నాయి. కానీభారీ వర్షాలు పడడం లేదు. ఖరీఫ్ సాగుకు నోచుకోవడం లేదు. రెండు మూడు రోజుల్లో వర్షాలుకురవకపోతే వేసిన పంటలు చేతికందక పంటలు ఎండిపోతాయని రైతులు వర్షాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అలా వరుణుడి కరుణ కోసం ఎదురుచూపులు చూస్తున్న రైతన్నల ఆశలు అవిరవుతున్నాయి. ఆకాశాన కారు మబ్బులు కనిపిస్తున్నా వర్షాలు మాత్రం కురవకపోవడంతో రైతన్నాలు ఆందోళన చెందుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత

ధారూర్, జూలై 17,ప్రభాతవార్త;
ఆధునిక దేవాలయాలుగా పిలువబడే ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో వేధిస్తుంది. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా సిబ్బంది లేక సామాన్యులు గ్రామీణ ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అన్ని సదుపాయాలు ఉన్నా..సిబ్బంది కొరత ఉండటంతో రోగులు అవస్థలు పడుతున్నారు. అయితే ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్‌వైజార్, (పర్యవేక్షకుడు) ఓపిడి కోసం స్టాప్‌నర్సు,స్వీపర్, కంటింజెంట్ వర్కర్ (అత్యవసర ఉద్యోగి) అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో స్వీపర్,ఎస్ఎన్ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సిబ్బంది కొరత....
సిబ్బంది కొరత ఉండటంతో రోగులకు సరైన వైద్యం అందకుండా పోతుందని మండల ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా ఆసుపత్రిలో సరైన సిబ్బంది లేక అత్యవసర సమయాల్లో ఇబ్బందులు ఏర్పాడే అస్కారం ఉంది. ముందే వర్షాకాలంలో దోమల ఉధృతి పెరిగి వాటి వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వ్యాధులు త్వరగా వ్యాపించే అవకాశం ఉంది. వ్యాపించకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలి, సీజనల్ వ్యాధులు గ్రామాలల్లో ప్రభలే అవకాశం ఉందని ఆసుపత్రి వస్తే సిబ్బంది కొరత ఇబ్బందులు ఎదుర్కొవాల్సీ వస్తుందని పలు గ్రామాల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని పలు గ్రామస్థుల ప్రజలు కోరుతున్నారు. ఆసుపత్రిలో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నాం, రమేష్, ధారూర్, ప్రభుత్వ ఆసుపత్రిలో సరైనా సిబ్బంది లేకపలుగ్రామాల ప్రజలుఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. సీజనల్‌వ్యాధులుసోకాకముందే అధికారులు వెంటనే మండలంలో సిబ్బంది కోరత లేకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి, ఉన్నతాధికారులకు నివేదించాం. వైద్యాధికారి శాంతి ,ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆసుపత్రిస్థాయికి తగ్గట్లుగాసిబ్బంది లేరని ఉన్నాతాధికారులకు ఎన్నో సార్లు నివేదించాం. ఆసుపత్రి సందర్శనకు వచ్చినప్పుడు కుడా వినతులు సమర్పించాం. కానీ సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నా ఉన్న వారితోనే మేరుగైన వైద్యం అందించెందుకు ప్రయత్నిస్తున్నాం.

పరామర్శించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట జూలై 17,ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దావల్ సత్తిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు ఈ నేపథ్యంలో శంకర్‌పల్లిలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య బాధితుడిని పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు. మెరుగైనా వైద్యం అంధించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ , ఎఎంసి చర్మన్లు రాంరెడ్డి, గీతాసింగ్, నాయకుడు కందాడ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

కానుగుల కుంటలో మునిగి ఒకరు మృతి

కడ్తాల్, జూలై 17, ప్రభాత వార్త : చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి కుంటలో మునిగి మృతిచదిన సంఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. దీనికి సంబంధించి కడ్తాల్ ఎస్సై వరప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కందుకూరు మండలం వుట్లపల్లి గ్రామానికి చెందిన దొంతుల అంజయ్య (45) మేస్త్రి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే గ్రామానికి చెందిన అంజయ్య, శ్రీను, కృష్ణయ, కలిసి కడ్తాల్ శివారులో ఉన్న ముచ్చర్ల గేట్ సమీపంలో కానుగులకుంట దగ్గరికి వెళ్లి చేపలు పట్టడానికి వెళ్లారు. అక్కడ చేపలు పట్టే క్రమంలో సాయంత్రం కుంటలో